# స్పందనతోనే సమస్యల పరిష్కారం..: జిల్లా ఎస్పీ

**: స్పందన కార్యక్రమానికి 112 ఫిర్యాదులు....**



**కర్నూలు క్రైమ్, జనవరి, 09, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 112 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని మా కుమార్తెకు హైదరాబాదులోని ఒక బీటెక్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ కోర్స్ లో సీటు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని ఒక వ్యక్తి మోసం చేశాడని కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. ఒక సినిమా నిర్మిస్తున్నానని చివరొ దశలో ఉందని పార్ట్నర్‌షిప్ ఇస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడనిలావా దేవిల గురించి చెప్పకుండా నన్ను బెదిరిస్తు న్నాడని కర్నూలు కు చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్లాట్ ఆక్రమించు కోవడానికి కొంతమంది వ్యక్తులు దౌర్జన్యం చేసున్నారని చర్యలు తీసుకోవాలను కర్నూలు కు చెందిన అంబుబాయి ఫిర్యాదు చేశారు. మా పోలాలలో పండించిన జోన్న పత్తి పంటలను పందులు నాశనం చేస్తున్నాయని పందుల యజమానుల పై చర్యలు తీసుకోవాలని సి.బెళగల్ మండలంకు చెందిన దానియేలు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తా మని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడని ఎమ్మిగనూరు టౌన్‌కు చెందిన అబ్దుల్ ఫిర్యాదు చేశారు. ఇసుక గ్రావేల్ భాగస్వామి వ్యాపారం చేద్దామని చెప్పి కొందరు వక్తులు నమ్మించి నా దగ్గర డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలుకు చెందిన వెంకటేశ్వర రెడ్డి ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ డిఎస్పీ వెంకటాద్రి నాగభూషణం లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

10 జనవరి 2023 మంగళవారం పేజీలు 4




# డీల్ ఓకే..!

- కొందరి వల్ల పోలీస్ వ్యవస్థకు చెడ్డ మచ్చ..
- మట్కా,గుట్కా బిటర్లే టార్గెట్..
- ముడుపులు తీసుకుని మూసిన కేసు..
- వేలంకు బేరం కుదుర్చుకున్న ఓ పోలీస్ ఉన్నతాధికారి..

సామాన్య ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది పోలీసులే. అలాంటిది పోలీసులు సామాన్య ప్రజలకు న్యాయం చేయకుండా కాసులకు కక్కుర్తి పడితే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని సామాన్య ప్రజానీకం వాపోతున్న వైనం. రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్రంలో మద్యపాన నిషేదం గుట్కా, మట్కా,పేకాట తదితర అసాంఘిక కార్యాకలాపాలపై ఒకవైపు ఉక్కుపాదం మోపు తుంటే కొందరు పోలీసులు మాత్రం వాటికి ఇన్ డైరెక్ట్‌గా సహకరిస్తున్నట్లు బహిరంగ ఆరో పణలు వినిపిస్తున్నాయి...!

**ఆదోని రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** సామాన్య ప్రజలకు ఏ సమస్య వచ్చి నా ముందుగా గుర్తొచ్చేది పోలీసులే. అలాంటిది పోలీసులు సామాన్య ప్రజలకు న్యాయం చేయకుండా కాసులకు కక్కుర్తి పడితే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని సామాన్య ప్రజానీకం వాపోతున్న వైనం. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మద్యపాన నిషేదం గుట్కా, మట్కా,పేకాట తదితర అసాంఘిక కార్యాకలాపాలపై ఒకవైపు ఉక్కుపాదం మోపుతుంటే కొందరు పోలీసులు మాత్రం వాటికి ఇన్ డైరెక్ట్‌గా సహకరిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తూ మూడు పువ్వులు..ఆరు కాయలుగా.. బెల్ట్ షాపులు నిర్వహించి జేబులు నింపుకుంటున్నారు. మద్యం దుకాణాలను నిర్వహిస్తుంటే పోలీసులు, సెబ్ పోలీసులు దాడులు నిర్వహించడంలో విఫలం చెందారా..లేక బెల్ట్ షాపు నిర్వాహకులకు ఇన్‌డైరెక్ట్‌గా సహకరిస్తున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో అయితే కొన్ని హోటళ్లు, దాబాలు బార్లను తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల అయితే ఏకంగా కర్ణాటక మద్యం విక్రయిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం కొనసాగుతుంది. అలాంటి హోటల్‌పై పోలీసులు దాడులు నిర్వహించి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో పోలీస్‌స్టేషన్‌లో ఆయా కేసుల్లో పట్టుబడిన వాహనాలను ప్రభుత్వం బహిరంగ వేలం నిర్వహించి వాహనాలను అమ్మడం జరిగింది. కానీ ఓ స్టేషన్‌లో వాహనాలు వేలంకు రాకముందే డీల్ కుదుర్చుకుని అమ్ముకున్నట్లు సమాచారం. ఆ స్టేషన్‌లో మాత్రం మా స్టేషన్‌లో ఏ అవినీతి లేదంటూ గొప్పలు చెప్పుకుంటున్న అధికారి పోలీస్ స్టేషన్‌లో గుట్టుచప్పుడు కాకుండా డీల్ కుదుర్చుకుని కొన్ని వాహనాలను విక్రయించినట్లు ఆరోపణ, మరో పోలీస్‌స్టేషన్‌లో అయితే ఓ కోర్టు కానిస్టేబుల్ మట్కా బీటర్‌నే టార్గెట్ చేసి నేను చెప్పినంత ఇవ్వకపోతే నీపై మరిన్ని కేసులు బనాయిస్తానని బెదిరించడం గమనార్హం. పోలీసులు ఇలాంటి పనులు చేయటం వలన పోలీస్ వ్యవస్థకే చెడ్డ మచ్చ వస్తుం దని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారు లపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో..లేదో..వేచి చూడాల్సిందే..!

# అర్హులైన ప్రతి గడపలో..అభివృద్ధి..సంక్షేమం..!

**- రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయం**

**ఆలూరు, జనవరి 9, ప్రభాతవార్త** అర్హులైన ప్రతి గడపలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభి వృద్ధి సంక్షేమ ఫలాలు అందచేస్తున్నా రని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మ నూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని 3వ సచివాలయం పరిది లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయ నకు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. స్థానిక తహశీ ల్దార్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం ప్రజాధారణ పొందు తుందన్నారు. ప్రజా సంకల్ప పాద యాత్ర నేటితో 4సం॥లు పూర్తి చేసు కున్న సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సిఎం జగన్ ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.3648కి.మీలు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలకు చలి ంచి పేదవారందరికి సంక్షేమ ఫలాలు అందేలా నవరత్న పథకాల ద్వారా విద్య, వైద్య, వ్యవసాయం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా ప్రతి గ్రామానికి గ్రామ, వార్డు సచివాలయం ,ప్రతి 50ఇళ్లకు వాలంటరీ వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రజల వద్దకే పాలన ఏర్పా టు చేసి సుస్థిరమైన పాలన అంద చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కింద న్నారు. మంత్రి ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షే మ పథకాలు, వారి ఇంటికి చేకూరుస్తు న్న లబ్ధి గురించి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఎంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, వాలంటరీలు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి కురువ శ్రీరా ములు, ఎంపిటిసి బోయ ఎల్లమ్మ, మం డల కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హను మయ్య, వార్డు సభ్యులు ఉరుకుంద, గౌడప్ప, యశ్వంత్, నాయకులు ఈరన్న, శ్రీధర్, గోవిందు, కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





అంగన్‌వాడీ పోస్టుల భర్తీకై విడుదలైన నోటిఫికేషన్‌లో..

# ఆ..దిద్దులేంటి..!?

- ఖాళీ అయిన స్థానాలకు బదులుగా.. మరోక స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు
- ఆయా పోస్టుకు రూ.3లక్షలు.. కార్యకర్తకు రూ.5లక్షలు పైమాటే...!
- జోరుగా భేర సారాలు... అన్నీ ఒక వర్గంలోని నేతలదే హవా....!
- తుది జాబితా ఆ నేత ఇచ్చే షీల్డు కవరే...!

**కోడుమూరు, జనవరి 9, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాలలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నోటిఫికేషన్‌లో కొన్ని పోస్టులకు దిద్దులుండడం గమనార్హం. ఆర్థాంతరంగా నోటిఫికేషన్ జాబితాలో అంగన్‌వాడీ అధికారులు చేసిన మార్పులు, చేర్పులపై భిన్నస్వ రాలు వినిపిస్తున్నాయి. ఈ దిద్ధులు ఎందుకు వచ్చాయని నిరుద్యోగ యువతులు ఇక్కడి అంగన్‌వాడీ అధికారులను ప్రశించినా వాటికి సరైన సమాధానం ఇచ్చేందుకు మౌనం వహించడం శోచనీయం. నియోజకవర్గం లోని మూడు మండలాల్లో 1 అంగన్ వాడీ కార్యకర్త పోస్టు, 14 అంగన్‌వాడీ ఆయాల నియామకాలకు అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను కోరుతున్నారు. ఈ నోటిఫికేషన్‌లో కోడుమూరు 2 అంగన్‌వాడీ సెంటర్, అమడగుంట్ల 2 సెంటర్, సి.బెళగల్ మండలంలోని మారందొడ్డి 2 సెంటర్‌లకు సంబంధిం చిన రిజర్వేషన్ల కేటాయింపులలో దిద్దులు ఉండడంపై నిరుద్యోగ యువతులు వీటిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కోడుమూరు1 సెంటర్ ఎస్సీలకు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ స్థానం నుంచి ఇది వరకు పనిచేసిన ఆయా గత ఏడాది సర్వీసు నుంచి రిటైర్డు అయ్యింది. అప్పటి నుంచి ఈ స్థానం ఖాళీగా ఉంది. అయితే ఇక్కడి అంగన్‌వాడీ అధికారులు మాత్రం ఇదే పోస్టుకు ఖాళీ చూపకుండా ఈ పోస్టుకు మరో ఆయాను అంగన్‌వాడీ అధికారులే నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేసి ఆ స్థానంను భర్తీ చేసి కోడుమూరు 2 అంగన్‌వాడీ సెంటర్ ఖాళీ అయినట్లు అధికారులు నోటిఫికేషన్‌లో దిద్ది ఆస్థా నంను వికలాంగులకు కేటాయించారు. ఇలా నోటిఫికేషన్‌లో తప్పులు తడకలు జరగడంపై సర్వత్రా ఆరోపణలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈతప్పులు ఎందుకుచేశారు.. ఎవరి చెబి దే మార్పులుచేశారన్న విషయాలు గోప్య ంగా మిగిలి పోయ్యావని తెలుస్తోంది.

**నియామకాలపై అనుమానాలు :** కోడుమూరు ఐసిడిఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు జరుగుతున్న నియామ కాలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పోస్టులకు జరుగుతున్న ఇంటర్వ్యూలు అంతా నామ మాత్రంగా జరిగే పరిస్థితులు ఉన్నాయనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. పేరుకు మాత్రమే నియామకాల జాబితాలను సృష్టించి వాటి పేరుతో దందా సాగిస్తున్నారన్న విమర్శలు కూడా గుప్పుమంటున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో ఆయా మండలాలలో ఖళీ అయిన అంగన్‌వాడీ సెంటర్ల భర్తీకై జోరుగా భేర సారాలు చేస్తున్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. ఒక్కొక్క ఆయా పోస్టుకు రూ.3లక్షలు, కార్యకర్త పోస్టుకు రూ.5లక్షలకు పైమాటగా చేస్తున్నట్లు, ఇదంతా అధికార పార్టీలోని ఒక వర్గం నుంచి పైరవీల దందా కొనసాగుతున్నట్లు తెలిసింది. అభ్యర్థుల నియామకాలకు నియమించిన కమిటీల ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉండవని, తుది జాబితా విడుదల అంతా ప్రజాప్రతినిధి నుంచి వచ్చే షీల్డు కవర్‌పైనే కమిటి అధికారులు ఫైనల్ చేస్తారనే విషయాలపై జోరుగా ప్రచారాలు దుమారం లేపుతున్నాయి. ఏది ఎమైన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వాల నుంచి ఎలాంటి నోటిఫికేషన్స్ విడుదల కాక పోవడంతో ప్రస్తుతం విడుదల అయిన అంగన్‌వాడీ పోస్టులకు జరుగుతున్న నియామకాలకు నిరుద్యోగ యువతులు ఆ పోస్టుల కోసం తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. ఎలాగైన ఎంత డబ్బు అడిగినా అభ్యర్థులు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

# నకిలీ ఫింగర్ ప్రింట్‌లతో హాజరు - కలెక్టర్ సీరియస్

**- సచివాలయ సిబ్బంది హాజరుపై నివేదికలు ఇవ్వండి**

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరిం చిన ప్రజావిజ్ఞప్తుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజిర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం జేసి నిశాంతితో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసంద ర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సచివాల యాల్లోని మీ సేవా కేంద్రాల్లోని సిబ్బంది ఫేక్ ఫింగ్‌ప్రింట్‌తో హాజరు వేసినట్లు రిపోర్టు వచ్చాయని పేర్కొ న్నారు. ఆత్మకూరు. బండిఆత్మకూరు, జూపాడుబంగ్లా, కోవెలకుంట్ల, కొలిమి గుండ్ల, రుద్రవరం మండలాల్లో ఈనకిలీ ఫింగర్ ప్రింట్‌తో హాజరువేసినట్లు గుర్తించామని విచారణ చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. పాములపాడు, బేతం చెర్ల, దొర్నిపాడు, ఆత్మకూరు సచి వాలయాల్లోని సిబ్బంది మధ్యాహ్నపు హాజరు 50 శాతం కన్నా తక్కువగా ఉందని నివేదికలు అందించాలని ఆదేశించారు. స్పందనకు సంబంధించి ప్రతిదరఖాస్తు సీరియస్‌గా తీసుకొని ప్రతిరోజు అరగంటపాటు స్పందన సమస్యలపై దృష్టిసారించాలని అన్ని శాఖల కోర్టుకేసులకు సంబంధించి ఫైల్ చేయడంతో పాటు మధ్యంతర తుది ఉత్తర్వులు అమలుచేయాలని పేర్కొ న్నారు. సమస్యల్లో కొన్ని వినతులు ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామ నివాసి దూదేకుల గద్దల నాగేష్ సర్వేనం.359లో 2.55 ఎకరాలు పొలం తనకు తన తల్లిపేరు మీద ఉందని నేను లేని సమయంలో నాపేరు మీద ఉన్న భాగం కూడ మా అమ్మపేరు మీద 1 బి అడంగల్ చేశారని నాపేరు మీద మార్పుచేసి పాస్‌బుక్కు ఇప్పించా లని కోరారు. కొలిమిగుండ్ల మండలం బెలుం సింగవరం గ్రామ నివాసి మునగాల దేవచంద్రుడు సర్వేనం. 78/2లో 2.52 ఎకరాలు సర్వేనం. 25/2లో 1.62 ఎకరాల పొలం గుత్తకు ఇచ్చామని అయితే అతను అన్యా యంగా దౌర్జన్యంగా అడంగల్‌లో అతనిపేరు నమోదుచేసుకున్నారని తన పొలం తనకు ఇప్పించాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో 268 మంది అర్జీదారులు తమ సమస్యలపై దరఖా స్తులు సమర్పించారు. ఈసమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబధిత అధికారులకు ఎండార్స్‌చేస్తు అదేశాలు జారీచేశారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, డిఇఓ అనురాధ, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డితో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.




# పోలీసులు ప్రజల్లో.. నమ్మకం కలిగించాలి

- ప్రజావిజ్ఞప్తులపై అలసత్వం వహించొద్దు
- పోలీస్‌స్పందనకు 117 ఫిర్యాదులు

**నంద్యాల క్రైం, జనవరి 9, ప్రభాతవార్త:** పోలీసులు ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా నలుమూలల నుంచి అనేక సమస్యలతో ఫిర్యాదులు ఇచ్చిన వాటిపై తక్షణ చర్యలు గైకొనాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. ప్రజావిజ్ఞప్తులపై ఎట్టి పరిస్థితుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం జిల్లాకేంద్రమైన ఎస్పీ కారా ్యలయంలో పోలీస్ స్పందన కార్యక్రమం జిల్లా ఎస్పీ నిర్వహిం చారు. ఫిర్యాదులు అందినవాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. చట్టపరిధిలోని ఫిర్యాదుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదేశించారు. ఫిర్యాదులు మళ్లి రిపిట్‌కాకుండా చూడాలని తెలిపారు. ఎక్కువగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య అస్తితగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు మొదలగు 110 ఫిర్యాదులు అందాయని తెలిపారు. నంద్యాల వెంకటాచలం కాలనీకి చెందిన బి అచ్చుత్యరావు నాకుమారులు నాదగ్గర వున్న అస్తి పంచుకొని నాజీవన ఉపాధి చూడకుండా నన్నుబయ టకు పంపారని నాజీవనానికి అధారం లేక ఇబ్బందు లు పడుతున్నట్లు ఎస్పీ ముందు వాపోయారు. ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన లక్ష్మీనారాయణరెడ్డి ఎస్సీ కార్పొరేషన్‌లో అవుట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రూ.47,500లు తీసుకొని ఉద్యోగం ఉప్పించకపోగా మోసం చేశారని రైతునగర్‌కు చెందిన బి సరోజ, మహేశ్వరమ్మ, వీరాంజనేయులు ఫిర్యాదు చేశారు. పలుకూరు గ్రామానికి చెందిన వై నాగపుల్లమ్మ అనే మహిళ ఆమె బ్యాంకు ఖాత నుంచి ఆమె ప్రమేయం లేకుండా రూ.10 వేలు గుర్తుతెలియని వ్యక్తులు తీసుకున్నారని సదరు బ్యాంకు మేనేజరును అడగ్గా సరైన సమాధా నం చెప్పలేదు. నాకు సహాయం చేయలేదని న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కర్నూలు పట్టణం వెంకటరమణ కాలనీకి చెందిన నరహరి సత్యనారా యణ పోస్టల్ డిపార్టుమెంటులో ఉద్యోగం ఇప్పిస్తానని బనగానపల్లె టౌన్‌కు చెందిన సుదర్శన్, సురేష్ అను ఇరువురి వద్ద రూ.10 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించలేదని డబ్బులు అడగ్గా మోసం చేశారని జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశారు. ఫిర్యాదులపై అధికారులు చర్యలను ఎస్పీ కారా ్యలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో జిల్లా ఎస్పీతో పాటు ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజినాయక్, దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీ మారుతిరావు, ఎస్ఐ కల్పనా, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.




# నష్టాల భాటలో..టమోటా రైతన్న..!

- దిగజారిన ధరలు.. పెట్టుబడులురాని వైనం
- మార్కెట్‌లో బాక్స్‌ధర రూ.50
- అమ్మకం జరపడం,రవాణాకు బాక్స్‌కు రూ.43 ఖర్చు
- అప్పుల పాలవుతున్న టమోటా రైతు





**గోనెగండ్ల జనవరి 9 ప్రభాతవార్త** టమోటా రైతు పరిస్థితి దయనీయంగా మారింది. కరువు కాలంలో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక పోవడంతో రైతు దిగాలు చెందుతు న్నాడు. ప్రస్తుతం ధరలు ఇలాగే కొనసాగితే పెట్టుబడులు కూడా చేతికి అందవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఎంతో ఆశతో రైతులు టమోటా సాగుచేశారు. సాగు ప్రారంభంలో ధరలు బాగా ఉండటంతో కంటికి రెప్పలా పంటను కాపాడుకు న్నారు. పంట చేతికి అందేసమయానికి వ్యాపారుల మాయాజాలనికి రైతులు బలవుతున్నారు. ధరలు పూర్తిగా పడిపోయాయి. మార్కెట్‌లో బాక్స్ ధర రూ.50 నుంచి రూ.60లోపే ధర పలుకుతుంది. దీంతో రవాణా ఖర్చులు, ఇతరత్ర ఖర్చులు కలిపి బాక్స్‌కు రూ.43 అవుతు ంది. దీంతో పెట్టుబడులు కూడా చేతికి అందే పరస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.

**2000 ఎకరాల్లో టమోటా సాగు:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాల్లో దాదాపు బావులు, బోర్ల కింద 2వేలు ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. ఎకరం పంట పెట్టు బడికి దాదాపు రూ.50వేలు నుంచి 65 వేల వరకు ఖర్చు అవు తుంది. పండిన పంటను మార్కెట్‌కు తీసుకువెళితే బాక్స్ కేవలం రూ.50 నుండి రూ.60 దాటడం లేదని టమోటా రైతులు వాపోతున్నారు. ధర పడిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.

**దళారులదే రాజ్యం :** రైతు నుంచి వ్యాపారులు కిలో రూ.2లకు కోనుగోలు చేసి వారు కిలో రూ.10లకు అమ్ముకుంటున్నారు. దీంతో వారికి టమోటా కిలోకు రూ.8 లాభం వస్తుంది. కష్టపడి పండించిన రైతులకు మాత్రం నష్టాలే మిగులు తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక బాక్స్‌కు పలికే ధర రూ.50 ఒక బాక్స్‌లో టమోటాలు 25 నుంచి 30 కిలోలు ఉంటాయి. గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరుకు రవాణా ఖర్చు బాక్స్‌కు రూ.25. కమీషన్ ఏజెంట్‌కు రూ.100లకు రూ.10. హమాలీకి బాక్స్‌కు రూ.4. మున్సిపాలిటికి బాక్స్‌కు రూ.4. టమోటాలు పొలంలో కొయడానికి ఒకరికి రూ.300. పొలం నుంచి ఆటోలో వేయడానికి కూలీ ఒక్కరికి రూ.250. ఈ ప్రకారం వ్యాపారం జరుగుతుంది. ధర మార్కెట్‌లో రూ.50లు మార్కెట్‌కు తరలించా డానికి రూ.43 ఖర్చు అవుతుంది. దీనికి తోడు టమోటా కోయడంకు కూలీలు రైతునే భరించాల్సి ఉంది. దీంతో టమోటా రైతుకు పెట్టుబడి పోయి అప్పుల పాలవుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**దిగుబడి ఉన్నా ధర లేదు : ఖాదర్‌బాషా, టమోటా రైతు గోనెగండ్ల.**

రెండు ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. పంట దిగుబడి బాగానే ఉంది. అయితే దళారులు, వ్యాపారులు కుమ్మకై పంట పండించిన రైతుకు అన్యాయం చేస్తున్నారు. ఎకరంకు 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. కొత కొయాల్సిన కూలీలకు రూ.250, నుంచి రూ.300 వరకు ఇవ్వాల్సి వస్తుంది. ధర లేక పోవడంతో ఇబ్బంది పడాల్సిన వస్తుందని అన్నారు.

# శ్రీశైలం మల్లన్నకు సహస్రదీపార్చనలు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి09, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్స వ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థాన అదికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.



## వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు-తెదేపా

**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14వ వార్డులో సోమవారం తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వ్రాతపూర ్వకంగా నమోదు చేసుకొని వారితో సంతకాలు తీసుకున్నారు. కొద్దిరోజులు ఓపిక పట్టాలని చంద్రబాబునాయుడును మరల ముఖ్యమంత్రిని చేసుకొని మన కష్టాలను దూరం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు, నారాయణగౌడ్, చిన్నగోపాల్‌గౌడ్, , రఘుల్‌రెడ్డి, మోష, రాజు, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలంలో యువశక్తి విజయవంతం చేయాలి



**నందవరం, జనవరి 9, ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగే పవన్ కళ్యాణ్ సభ యువత శక్తితో విజయవంతం చేయాలని మండల జనసేన పార్టీ కన్వీనర్ చాకలి ఎల్లప్ప పిలుపునిచా ్చరు. సోమవారం మండల పరిధిలో నాగలదిన ్నె గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. వీర మహిళలు, యువశక్తిని ప్రదర్శింపచేయాలన్నారు. ఈనెల 12న యువగళం ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. పవన్ కళ్యాణ్ సందేశాన్ని ప్రజలకు చేరేవిధంగా చేయాలన్నారు. సభ కోసం ఓ ప్రైవేట్ స్థలంలోఅన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మన నాయకుడు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి యువత చేతులు కలిపి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో చంటి, నరసప్ప, చంద్రబాబునాయుడు, మారెప్ప, ఇర్ఫాన్‌బాష, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు ఎస్‌డీపీఐ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



**వెలుగోడు, జనవరి9, ప్రభాతవార్త :** వెలుగోడు మండల ఎస్‌డీపీఐ నూతన కార్యవర్గ కమిటీని శ్రీశైల నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెలుగోడు ఎస్‌డీపీఐ అధ్యక్షునిగా ఇంతియాజ్ బాషా, ఉపాధ్యక్షులుగా సద్దాంహుసేన్, జనరల్ సెక్రటర్‌ఫయాజ్, సెక్రటరీగా మజీద్ ఖాన్, కార్యదర్శిగా రఫీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ అధ్యక్షుడు ఇంతియాజ్ మాట్లాడుతూ తనకు ఈ భాద్యతను అప్పగించినందుకు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. వెలుగోడు పట్టణంలో అన్ని బ్రాంచ్ కమిటీలు చేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, వైస్ ప్రెసిడెంట్ లింకన్ రాజు, శ్రీశైల నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు అమన్, ఫకృద్దీన్, షాహింషా, ఫజులుల్లాహ్ , సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి విరాళంగా పుస్తకాల అందజేత



**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం ఎన్‌హెచ్‌ఆర్‌సిసి జిల్లా అధ్యక్షులు ప్రకాశ్‌సింగ్ గ్రంథాలయాధికారిణి కవితబాయికి విరాళంగా సాహిత్య, ఆధ్యాత్మిక పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌సింగ్ మాట్లాడుతూ పుట్టినరోజులు అందరికి వస్తాయన్నారు. అయితే తన ప్రతి పుట్టినరోజున ఏదో ఒక సేవాకార్యక్రమం చేయడం తన అలవాటన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే తాను ఇలా నలగురికి ఉపయోగపడే పుస్తకాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వియం. హరిసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యన్నదానానికి విరాళాలు

**- నగదుతో పాటు నిత్యావసరవస్తువులు అందించిన దాతలు**



**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** వెల్దుర్తి జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామిసద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిసు ్తన్న నిత్యన్నదానానికి సోమవారం దాతలు నగదు, నిత్యావసరవస్తువుల రూపంలో అందించారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన గంగాధర్‌నాయుడు తమ కుమారుడు చిన్నారి దత ్తసాయికుమార్‌నాయుడు జ్ఞాపకార్థం రూ.2500 నగదును, అదేవిధంగా ఎరుకలి నాగేశ్వరరావు, డేవిడ్‌లు క్వింటం బియ్యం, 45కేజీల కందిబ్యాళ్లు ఆలయకమిటీ అధ క్షులు బొమ్మననాగసుదర్శన్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఆలయకమిటీ ప్రధానఅర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ అర్చకత్వమున స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయకమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిరంజీవి, మధు, వడ్లమహేష్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా యువతకు ఆదర్శం

**గోనెగండ్ల జనవరి 9 ప్రభాతవార్త :** నాటి మహిళా చదువులకు షేక్ ఫాతిమా అండగా నిలిచిందని మేజర్ సర్పంచ్ పి.హైమావతి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో షేక్ ఫాతిమా 192 వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు బాలికలను స్వచ్ఛందంగా విద్యను అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు. తన ఇంటిని పాఠశాలగా మార్చి విద్యబోధన చేసిన ధీశాలి ఫాతిమా అని వారు కోనియాడారు. ఈమె ప్రతి ఒక్కరికి ఆదర్శవంతురాలని కోనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఎన్‌వీ బాబునాయుడు, గోవిందు, ఫకృద్దీన్, మాలాంగ్, సుభాన్, హాజీమలాంగ్, చికెన్ రాజా, సచివాలయ సిబ్బంది. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 10,11న పెద్దమ్మ జాతర




**అవుకు, జనవరి9, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండమనాయునిపల్లెలో ఈనెల 10,11వ తేదిల్లో పెద్దమ్మ తల్లి జాతరను జరుపుకొనుటకు గ్రామపెద్దలు నిర్ణయించారు. ఈ జాతరలో ఇతర గ్రామాల నుండి ఇతర జిల్లాల నుండి ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది ప్రజలు వస్తారని గ్రామంలో జాతరకు అందరు సహకరించాలని వచ్చిన బంధవులకు ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు కాని, ఘర్షణలుకాని లేకుండా చూసుకోవాలని గ్రామ పెద్దలు మరియు గిరిజన సమాఖ్య నాయకుడు తెలియజేశారు. అదే విధంగా పోలీస్ వారు 10,11వ తేదిల్లో జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గ్రామంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య అవుకు మండల కార్యదర్శి కోనాటి బాలసుంకన్న, కోశాధికారి గోపాల్ ఈరన్న, మోహన్, పెద్దన్న, పుల్లన్న, గణేష్, రామాంజి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె శ్రీ చైతన్య అకాడమిక్ వారి ఒలంపియాడ్ పరీక్షలో విద్యార్థుల ప్రభంజనం



**బనగానపల్లె, జనవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ చైతన్య అకాడమిక్ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ ధాత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి ఒలంపియాడ్ అయినటువంటి ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో భాగంగా ఎంటిఎస్‌వో నందు 24, జిటిఎస్‌వో నందు 19, ఎస్టీఎస్‌వో నందు 13, ఏటీఎస్‌వో నందు 8, ఈటీఎస్‌వో నందు 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. మొత్తంగా 160మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఒలంపియాడ్ నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థాయి పరీక్షకు ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత, వైస్ ప్రిన్సిపాల్ సమీర్, డీన్ హరీష్, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ సంతోష్‌బాబు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

**బనగానపల్లెరూరల్, జనవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్స రం చదువుతున్న బి.బాలయ్య, ప్రథమ సంవత్స రం చదువుతున్న యు.సుభాష్‌లు ఈనెల 13వ తేది నుండి 17వ తేది వరకు కర్నాటక రాష్ట్రంలోని మంగళూరు యూనివర్శిటీ వారు నిర్వహించే ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.స్వర్ణలతాదేవి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎంపికకు కృషిచేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈ.విజయకుమారిని ప్రిన్సిపాల్ అభినందించారు.



యూ.సుభాష్



బి.బాలయ్య

## అనాధ శవానికి అంత్యక్రియలు

**బేతంచెర్ల, జనవరి9, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని అయ్యలచెరువులోని మిస్పా అనాథశ్రమంలో ఆశ్రయం పొందుతూ మృతి చెందిన లక్ష్మినారాయణ(60)అనే వృద్ధుడికి ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు వన్నూరు బాషా బృందం సోమవారం అంత్యక్రియలు చేశారు. నెల్లూరు జిల్లా సింగసాని గ్రామ నివాసి అయిన లక్ష్మినారాయణ గత కొన్నేళ్లుగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. అనారోగ్యంతో మృతి చెందడంతో ఆశ్రమ నిర్వాహకులు జకారయ్య సమాచారం మేరకు అయ్యలచెరువులో స్మశానవాటికలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు వన్నూరు బాషా, నాగేశ్వరరెడ్డి, రాఘవేంద్ర, అక్బర్ తదితరులు అంత్యక్రియలు నిర్వహించారు.

## రజకుల సమస్యలను పరిష్కరించాలి

**పాములపాడు, జనవరి9, ప్రభాతవార్త :** రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమేపరిష్కరించాలని మండల రజకవృత్తిదారుల సంఘం అధ్యక్షులు రామకృష్ణుడు కోరారు. సోమవారం పాములపాడులో రజకవృత్తిదారుల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రజకవృత్తిదారుల సంఘం నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కోసం కలిసికట్టుగా రజకులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతుసంఘంనాయకులు సోమన్న, రజకసంఘం నాయకులు వెంకటేవ్వర్లు, గోపాల్, తిమ్మయ్య, లింగేష్, నాగన్న, శివుడు, సునీత, సునీల తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి గర్భవతి ఆల్‌బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

**దేవనకొండ, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రతి గర్బవతి ఆల్‌బెండజోల్ మాత్రలు తీసుకోవాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్ర అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పిల్లవాడి ఆధార్ అప్‌డేట్, ఆధార్ నమోదు సచివాలయంలో తప్పనిసరిగా చేయించాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో తల్లులు, పిల్లలకు అందించే భోజనం ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే కిషోర బాలికల గురించి అవగాహన కల్పించారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల పెరుగుదల మానిటరింగ్ తప్పక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎంపిక

**తుగ్గలి, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మస్తాన్‌వలి అధ్యక్షతన సోమవారం ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎంపిక నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యు కారుమంచి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేష్, తుగ్గలి మండల కార్యదర్శి కామ్రేడ్ సుల్తాన్‌లు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ తుగ్గలి మండల అధ్యక్షులుగా రాంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా మారెళ్ల వడ్డే నాగేష్, ఆర్ఎస్ పెండేకల్ మహేంద్రలను, ఏఐవైఎఫ్ తుగ్గలి మండల కార్యదర్శి రామకొండ వినోద్, సహాయ కార్యదర్శులుగా పెండేకల్ సాయి, ఆర్ఎస్ పెండేకల్ సింహాద్రి, కోశాధికారిగా పెండేకల్ సుల్తాన్, గౌరవ అధ్యక్షులుగా సూరారెడ్డితో పాటు 11మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చదువుల కాశీనాథ్, రాంపల్లి వెంకటరామిరెడ్డి, రవి, నజీర్, మాభాష, కాశీంవలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'టిటిడి వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు ..'

**బెలుం(కొలిమిగుండ్ల), జనవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని బెలుం గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ దేవాలయంలో తిరుమల తిరుపతి వెవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి ఆధ్వర్యంలో సోమవారం ధార్మిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా కార్య నిర్వాహకులు మల్లు వెంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు వెంకట శివారెడ్డి, మొలక హుశేనయ్య, రామేశ్వరరెడ్డి, బి.వెంకట శివారెడ్డి, బిఎస్ఎన్ఎల్ శేఖర్ తదితరులు ఈ సందర్భంగా ధార్మిక కార్యక్రమాల కరపత్రాలు విడుదల చేశారు. నాలుగు రోజుల పాటు ప్రత్యేక భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, ధార్మిక ప్రవచనాలు తదితర కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని విజయవతం చేయాలని కోరారు.

## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, జనవరి 9, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంకు చెందిన నాగరాజు అనే వైసిపి కార్యకర్త అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృ తి చెందాడు. సమాచారం తెలుసుకున్న వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప రెడ్డి ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు నాగరాజు కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. నాగరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వైఎస్ఆర్ బీమా నగదు రూ.10,000 అందించారు. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కూడా వారి కుటంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. నాగరాజు కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామనిప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీరివెంట వైసిపి పట్టణ కార్యదర్శి అశోక్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవనకొండ, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో విఆర్‌ఏగా పనిచేస్తున్న తలారి నాగప్ప కడుపునొప్పి తాళలేక ఆదివారం మృతిచెందడం జరిగింది. మృతిచెందిన తలారి నాగప్ప దహన సంస్కారాలకు సోమవారం రూ.15వేలు ఆర్ఐ విష్ణుమాధవ్, జూనియర్ అసిస్టెంట్ నబీరసూల్, విఆర్ఓ బి కౌలుట్లలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారసత్వం పరంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏ నాయకులు రామాంజనేయులు, గ్రామ సేవకులు రాఘవేంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## "పందుల బారి నుండి రక్షించండి .. రైతుల మొర .."



**కొలిమిగుండ్ల, జనవరి 9, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో పందుల బెడద తీవ్రంగా ఉందని, పందుల బారి నుండి గ్రామ ప్రజలను, తమ పంటలను కాపాడాలంటూ పలువురు రైతులు స్పందన కార్యక్రమంలో మొర పెట్టుకున్నారు. గ్రామ పరిసరాల్లో సాగుచేసిన పంటలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకవచ్చామని, అనేక సార్లు పత్రికల్లో కథనాలు వచ్చాయని, అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నా, పంటలను నాశనం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం తీవ్ర బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి పందుల బెడదను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తి

**పత్తికొండ, జనవరి 9, ప్రభాతవార్త :** జన సంక్షేమమే పరమావధిగా చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నేటితో నాలుగేళ్లు పూర్తి కావడంతో సోమవారం పోచిమిరెడ్డి సేవాదల్ ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల నందు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి కుమార్తె భార్గవి కేక్‌కట్ చేసి గర్బిణిస్త్రీలకు తినిపించారు. అలాగే ప్రతి నెల 9వ తేదీన స్కానింగ్ కొరకు వచ్చే గర్బిణిస్త్రీలకు ఆసుపత్రి వైద్యులు సుజాత, వెంకటేశ్వర్లు పౌష్టికాహారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ లైట్ నాగరాజు, ఎంపిటిసిలు అనిత, దేవరగట్టు లక్ష్మి, నేనవత్ సరోజ, మాజీ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, గోవిందరాజు, శాబ్దిన్, నూర్‌భాషా, బోడా శీను, శివ, గణపతి, పులికొండ, రామానాయుడు, రహంతుల్లా, సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

## రీన్యూ పవర్ విండో కంపెనీ సేవలు ఎనలేనివి

**- భవిత కేంద్రం ఉపాధ్యాయులు రామదాసు, అరుణజ్యోతి**

**ఆలూరు, జనవరి 9, ప్రభాతవార్త :** రీన్యూ పవర్ విండో కంపెనీ సేవలు ఎనలేనివని భవితా కేంద్రం ఉపాధ్యాయులు రామదాసు, అరుణజ్యోతిలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆలూరు ప్రత్యేక అవసరాలు గల శిక్షణ కేంద్రం(భవితా కేంద్రం) నందు ఉన్న దివ్యాంగులకు 20దుప్పట్లను రీన్యూ పవర్ విండో కంపెనీ ప్రతినిధి ఉదయ్, శ్రీనివాసులు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ప్రతిఒక్కరు శ్రద్దగా చదువుకోవాలని ఇందుకు ప్రత్యేక వసతులు కల్పించడం జరిగిందని ప్రభుత్వ రాయితీలను, సదుపాయాలను ఉపయోగించుకోవాలని వారు సూచించారు. దుప్పట్లు అందచేసినందుకు భవితా కేంద్రం సిబ్బంది కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరఫిస్టు సోమశేఖర్, ఆయా త్రివేణిలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వెంకటరమణ మృతి

**కౌతాళం, జనవరి09, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో రెగ్యులర్ భజంత్రీ సిబ్బందిగా పనిచేస్తున్న వెంకటరమణ(36) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. నంద్యాల జిల్లాలోని సరకాల గ్రామం ఆయన సొంత ఊరు. వెంకటరమణ మృతి పట్ల ఆలయ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటరమణ మృతి తీరనిలోటని వాపోయారు. నంద్యాల జిల్లాలోని సరకాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 'యుటిఎఫ్ క్యాలండరు ఆవిష్కరణ ..'




**కొలిమిగుండ్ల, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రముఖ ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ నూతన 2023క్యాలండరును కొలిమిగుండ్ల ఎంఇఒ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. మండల విధ్యాధికారి జిలానీ భాషా, యుటిఎఫ్ అధ్యక్షులు సుంకన్న, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, సత్యప్రకాశం తదితరుల ఆధ్వర్యంలో యుటిఎఫ్ క్యాలండరు, డైరీని ఆవిష్కరించారు. యుటిఎఫ్ డైరీని పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను, కాంపిటేటివ్ పరిక్షల మెటీరియల్‌ను అందుబాటులోకి తీసుక రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, షబ్బీర్, దేవి, ఆనంద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**హొళగుంద, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామం నుండి అయ్యప్పస్వామి భక్తులు భక్తిశ్రద్దలతో, నియమనీష్టలతో 41రోజులు అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకుని సోమవారం స్వామియే శరణం అయ్యప్ప ఇరుముడి కట్టు..శబరిమలై ఎక్కు..అంటూ శరణఘోషాలు చెబుతూ 27మంది అయ్యప్పస్వామి భక్తులు శబరిమలకు బయలుదేరారు. ఇరుముడి శుభ కార్యక్రమంలో గ్రామపెద్దలు పెద్దఎత్తున పాల్గొని క్షేమంగా వెళ్లి..లాభంగా రండి..అంటూ అయ్యప్ప స్వామి భక్తులను సాగనంపారు. విచ్చేసిన భక్తులకు అయ్యప్పస్వామి ఆలయంలో తీర్థప్రసాదాలు అందచేశారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం

**ఆలూరు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హులేబీడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో 366మంది విద్యార్థులకు గాను 250మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాభోదనతో పాటు మెనూ ప్రకారం అన్నం, సాంబారు, గుడ్డుతో పాటు వారానికి ఒకసారి చికెన్ పెడుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అమ్మఒడి, విద్యా దీవెన, విద్యాకానుకతో పాటు మెనూ ప్రకారం భోజనం అందిస్తుండడంతో తమ పిల్లలు బాగా చదువుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తునా ్నరు. సోమవారం రోజు 7వ, 9వ తరగతి పిల్లలకు పరీక్షలు జరిగాయి.

## వైసిపితోనే ఎస్‌సిలకు న్యాయం

**- ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు**

**చిప్పగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలకు వైసిపి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు నాగరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేమకల్ గ్రామంలో ఎస్‌సి కాలనీలో రహదారి సరిగా లేదని సిసిరోడ్డు వేయాలని కన్వీనర్ గుమ్మనూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన మంత్రి జయరాం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందిస్తూ రహదారి ఎస్టిమెంట్ వేసి పంచాయతీ తీర్మాణం పత్రం సిద్దం చేసుకోవాలని తెలిపారన్నారు. అనంతరం సిసి రోడ్డు నిర్మాణానికి కృషి అదేవిధంగా మాకు గ్రామంలో అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్న గ్రామ వైసిపి నాయకుడు డాక్టర్ వీరాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. తలారి హనుమంతు, వంశీ, శివ, రాజేంద్రప్రసాద్, రాజన్న, శ్రీధర్, అజయ్, సంగమేశ్వరలు పాల్గొన్నారు.



## సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేర్చడంలో తమవంతు పాత్రను పోషించింది వార్త

**-వైకాపా నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి**

**- తెలుగు జాతీయ తెలుగు దినపత్రిక వార్త 2023 క్యాలెండర్ ఆవిష్కరణ**

**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేర్చడంలో తెలుగు జాతీయ దినప త్రిక వార్త తమ వంతు పాత్రను పోషించిందని ఎస్.బోయినపల్లి గ్రామ వైకాపా యువనాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎస్.బో యినపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో సోమవారం తెలుగు జాతీయ దినపత్రిక వార్త-2023 క్యాలెండర్‌ను అశోక్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విలువలకు ఊపిరిపోస్తూ ప్రజాసంక్షేమపత్రికగా నిలిచిందన్నారు. అక్షరమే ఆయుధంగా నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి, చిన్నారులు రిషిక, రిషిత, వెల్దుర్తి వార్త పాత్రికేయుడు షేక్.అమీర్, చిన్నారి షేక్.అర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదుచేయాలి

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి, భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహేబ్ అంబేద్కర్‌ను నీచాతినీచంగా దుర్భాషలాడిన ఇస్మాయిల్, శ్రీనివాసులుపై కేసు నమోదుచేయాలని, జాతీయ మాలమహానాడు కార్యదర్శి సాగరాజు మునయ్య, బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అద్యక్షులు సతీష్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. ఎస్సీ కులాల వారిని ఇస్మాయిల్ అనే ఉద్యోగి ఫోన్‌కాల్‌లో దూషించడం ఆ ఆడియో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుండడం అలా మాట్లాడేందుకు ప్రేరేపించిన శ్రీనివాసరావు దుషణలు చేయడం వల్ల మా యొక్క మనోభావాలు దెబ్బతిన్నాయని క్షమించరాని నేరానికి పాల్పడ్డారని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, దేశద్రోహం, రాజద్రోహం కింద నమోదుచేయాలని కోరారు. ఒకప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ఇలా మాట్లాడడం సమంజసం కాదని దీని వెనుక ఏవరేవరు ఉన్నారో వారిందరిపై కేసునమోదుచేయాలని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తోగూరు అర్థర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తు అంబేద్కర్‌ను దూషించడం, అవమానించడం చాల పెద్ద తప్పు అని ఈ విషయాన్ని కలెక్టరు, ఎస్పీ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆనందరావు, శారదాదేవి, మద్దిలేటి, ఆనంద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జిఓను ఉపసంహరించుకోవాలి

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలపై ప్రభుత్వం కక్షపూరిత దోరణిగా వ్యవహరిస్తుందని ఇందుకు జిఓనం.1ని తెచ్చిందని దీన్ని వెంటనే రద్దుచేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరంచేస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లాకార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. నంద్యాల డివిజన్‌కార్యదర్శి శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి చౌడప్ప, ఎస్‌ఎండి రఫీ, ఎస్ మహమ్మద్, మౌలిషా, అజీజ్‌ల అద్వర్యంలో ఎపీటీఎఫ్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో కందుకూరు, గుంటూరులో జరిగిన సంఘటనలు సాకుగా చూపించి చీకటి జిఓను తీసుకువచ్చి ప్రభుత్వం తన నిరంకుశ వైఖరీ చాటుకున్నారని విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటకలిసిపోతుందని నియంతలా వ్యవహరిస్తు ప్రజాస్వామ్య హక్కులను, ప్రతిపక్షనేతల గొంతులను నొక్కడానికి ఈప్రభుత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, తమ డిమాండ్ల పరిష్కారానికై ఉద్యమాలు బాట పడుతున్నారని వారిని అణిచివేయడానికి తమ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని మరల్చడానికి ఇటువంటి చీకటి జిఓలు తెచ్చారని విమర్శించారు. చీకటి జీఓ నం.1ని రద్దుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలుచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లా కళాశాలల్లో రూ.10 వేలకు బదులు రూ.30 వేలు వసూలు

**నంద్యాల విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** లాసెట్ పరీక్ష రాసిన అభ్యర్థులకు మరోసారి వెబ్‌కౌన్సిలింగ్ విడుదల చేసి సర్టిఫికెట్ అప్‌లోడ్‌కు అవకాశం కల్పించాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి వర్కింగ్ ప్రసిడెంట్ షేక్ రియాజ్, దివాకర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా లాసెట్ పరీక్షలు 8 వేలమందికి పైగా అభ్యర్థులు పరీక్షలు రాస్తే మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల కోర్సులకు 7,851 సీట్లకు గాను మొదటి వెబ్‌కౌన్సిలింగ్‌లో 4022 మంది విద్యార్థులక మాత్రమే సీట్లు అలాట్‌మెంట్ చేయడం జరిగిందని ఇంకా 3829 మంది లాసెట్ విద్యార్థులు వెబ్‌కౌన్సిలింగ్ తేది తెలియక దరఖాస్తుచేసుకోలేదని కన్వీనర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని రెండవ వెబ్‌కౌన్సిలింగ్‌కు అవకాశం ఇచ్చి విద్యార్థుల సర్టిఫికెట్ల అప్‌లోడింగ్‌కు అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటివరకు లా కళాశాలల్లో చేరిన విద్యార్థులకు అలాట్‌మెంట్ అర్డర్‌లో కేటాయించిన ఫీజు రూ.10 వేలు కాగ యాజమాన్యాలు రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నాయని అరోపించారు. బిల్డింగ్ ఫీజు, అంటూ లైబ్రరీ ఫీజు అంటు వివిధ రకాల ఫీజులతో అధిక వసూలును అరికట్టాలన్నారు. లా కళాశాలల్లో నాన్‌లోకల్ క్యాటగిరి కింద 10 శాతం మాత్రమే ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించాలన్న నిబందన ఉన్నప్పటికి వేరే రాష్ట్ర విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి మేనేజ్‌మెంటు సీట్లు అమ్ముకుంటున్న లాకళాశాలలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దుచేయాలని వారు డిమాండ్‌చేశారు. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి డబ్బే ద్యేయంగా పనిచేస్తున్న కళాశాలలపై ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తులసి, సోము తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

**నంద్యాల విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** రెండు తెలుగురాష్ట్రాల్లో కృష్ణానది జలాల నిర్వహణ, వినియోగంపై వివాదాలను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం కృష్ణానది యాజమాన్యబోర్డును కర్నూలులో ఏర్పాటుచేయాలని రాయలసీమ సాగునీటి సమితి నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల్లో వివేకానంద ఆడిటోరియంలో రౌండ్‌టెబుల్ సమావేశం నిర్వహించారు. వైఎన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడారు. కడప జిల్లా భారతీయ కిసాన్‌సంఘ్ అధ్యక్షులు సహదేవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, గోశెట్టి వెంకటరమణయ్య, కృష్ణారెడ్డి, అడ్వకేట్ శంకరయ్య, చింతల కుమార్, గోస్పాడు మండల రైతు నాయకులు బాలీశ్వర్‌రెడ్డి, పులి కొండన్న, నసరుల్లాఖాన్, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సంజీవరెడ్డి, శంకరయ్య, శివనాగిరెడ్డి, దండెం పార్థసారథిరెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోస్పాడు మాజీ ఎంపిటిసి వుసేన్‌సాహేబ్, రామనాగిరెడ్డి, పర్వీన్, తిరుపాల్ యాదవ్, సాకేశ్వర్‌రెడ్డి, పిట్టం పెద్ద రామసుబ్బారెడ్డి పాటు జిల్లాలోని వివిధ రైతులు పాల్గొని ప్రసంగించారు. కృష్ణా నది యాజమాన్యబోర్డును రాయలసీమలోని ప్రజాప్రతినిధులు అందరు కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు ఉత్తరాలు రాయాలని పేర్కొన్నారు. కెఆర్‌ఎంబి బోర్డు ఏర్పాటుకు ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, శ్రీశైలం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి, శాసన మండలి సభ్యులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పుట్లపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీదర్‌రెడ్డి, ఆధోని శాసన సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, నందికొట్కూరు శాసన సభ్యులు తోగూరు అర్థర్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. బోర్డును కర్నూలులో ఏర్పాటు చేసేందుకు జిల్లా కేంద్రమైన నంద్యాల్లో ఈనెల 17న భారీ సత్యాగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులందరు ఈవిజయానికి తోడ్పాడాలని వారు కోరారు.

## 14న ఉరుసు వేడుకలు

**కౌతాళం, జనవరి09, ప్రభాతవార్త ;** కౌతాళం మండలంలోని శ్రీశ్రీ జగద్గురు ఖాదర్లింగస్వామి 13వ పీఠాధిపతి సయ్యద్‌పీర్ యొక్క హజ్రత్ కాజాసయ్యద్‌షా సాహెబ్ పీఆర్ 1వ ఉరుసు ఏ షరీఫ్ బళ్లారి జిల్లా కురుగోడు గ్రామంలో వెలిసిన జగద్గురు సయ్యద్‌షా సానిలింగా సాహెబ్(స్వామి) వారి ఉరుసు వేడుకలను ఈనెల 14వ తేదీ నుంచి జరగనున్నాయి. 14న గంధం, 15న ఉరుసు, 16న జియారత్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులందరూ తరలివచ్చి ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని శ్రీశ్రీ జగద్గురు ఖాదర్‌లింగస్వామి దర్గా పీఠాధిపతి మున్నాసాహెబ్ పేర్కొన్నారు.

## 75 ఏళ్ల చరిత్రలో బేతంచెర్లకు బుగ్గన చేసిందేమి లేదు

## తాగునీటి రాజకీయాలు తప్పా

**బేతంచెర్ల, జనవరి9, ప్రభాతవార్త:** 75ఏళ్ల చరిత్ర కలిగిన కుటుంబమని చెప్పుకుంటున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పంచాయతీని తమ ఆధీనంలో ఉంచుకుని తాగునీటి పై రాజకీయాలు చేశారు తప్పా అభివృద్ధి శూన్యమని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని 12వ వార్డు సంజీవనగర్ నందు స్థానిక నాయకులు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ నగర పంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్‌గా టీడీపీ అభ్యర్థిని గెలిపించారనే ఉద్దేశ్యంతో 10-15 రోజులకొకసారి తాగునీటిని వదులుతూ వేధిస్తుండడంతో ప్రశ్నించిన టీడీపీ నాయకుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయించడం మంత్రి బుగ్గనకే దక్కిందని ఆయన అన్నారు. ఇంతకంటే బుగ్గన చేసిన అభివృద్ధి ఏమిలేదని ఆయన అన్నారు. గత 75 సంవత్సరాలుగా ఏ ఎన్నికలు వచ్చినా తమకు ఓటు వేయకుండా వేరే వారికి వేస్తే తాగునీటి కష్టాలు తప్పవని హెచ్చరిస్తూ నీటి రాజకీయాలు చేయడం తప్పా అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. అక్రమ కేసుల బనాయింపులతో టీడీపీ కార్యకర్తలను బెదిరించలేరన్న విషయాన్ని గుర్తించాలని ఆయన హితవు



ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుబ్బారెడ్డి

పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మంత్రి బుగ్గన కక్షసాధింపుతో బనాయిస్తున్న అక్రమ కేసులతో వివరించడం జరిగింది. అలాగే మండల పరిధిలోని మండ్లవానిపల్లెలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, గ్రామ నాయకులు మధుసూదన్, కృష్ణుడులతో కలిసి ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాశ్రేయస్సు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని యల్ల నాగయ్య అన్నారు. ఆయా కార్య క్రమాలలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, మాజీ ఎంపిటిసి జాకీరులా బేగ్, నియోజకవర్గ సలహాదారు తిరుమలేష్ చౌదరి, టైలర్ రాముడు, ఆవుల రామకృష్ణ, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, విజయ్‌భట్టు, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాయక్, మాధవ్, ఫయాజ్, అధిక

# ప్రభుత్వాసుపత్రులలో అన్నమో రామచంద్రా..

**ప్రభుత్వాసుపత్రులలో అన్నమో రామచంద్రా...**

**వైద్యసేవల కోసం వచ్చి అర్ధాకలితో గర్భిణిస్త్రీలు**

**భోజనవసతిని కల్పించాలని దాతలకు వేడుకోలు..**

**ప్రభుత్వం స్పందించాలని ప్రజల వినతి**



జలదుర్గం పిహెచ్‌సికి వచ్చిన గర్భవతులు

**ప్యాపిలి జనవరి9(ప్రభాతవార్త):** ప్రజా సమూహంగా ఉన్న సమాజంలో నేటికి అర్ధాకలితో అలమటిస్తున్న దీనులు ఉండటం భాధకరం. కండ కలవాడే మనిషియో..తిండ ఉంటేనే కండ కలదోయి అన్న గురజాడ సూక్తి నేటికి అమలు కాని దుస్థితి ఏర్పడింది. మూడు పూటల కడుపు నిండ తినడానికి ఆహారం లేకు దీనావస్థలో మగ్గుతున్న వారి వేధన వర్ణాతీతం. సామాజిక సేవా సంస్థలు, దాతలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికి నిరుపేదలకు తిండి దోరకడం గగనంగా మారింది. ఆలయాలలో నిత్యాన్నదానాలు నిర్వహిస్తున్న దాతలకు ప్రభుత్వాసుపత్రులకు వచ్చే గర్భణి స్త్రీలు ఆహారం కోసం పడుతున్న వేదనలు సామాజిక సేవాపరులకు, దాతలకు కనిపించక పోవడం శోచనీయం. సహజంగా ఒక పూట తిండి లేకపోతే అల్లాడుతుంటే భవిష్యత్తును అందించే శిశువును మోస్తున్న గర్భవతులకు అన్నం పెట్టాలనే యోచన ప్రభుత్వాలకు, దాతలకు కలగపోవడం విచారకరం. ఆసుపత్రులకు పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులు ఆహారం లేక అర్ధాకలితోనే స్వప్రాంతాలకు వెళ్ళుతున్నారు. ప్యాపిలి, జలదుర్గం గ్రామాలలో ఉన్న పిహెచ్‌సిలలో పరీక్షల కోసం వచ్చిన గర్భిణి స్త్రీల ఆర్ధాకలిపై ప్రభాతవార్త కథనం. మండల కేంద్రమైన ప్యాపిలి ప్రభుత్వాసుపత్రికి నెలనెల దాదాపు రెండు వందల మంది గర్భిణి స్త్రీలు వైద్య పరీక్షల నిమిత్తం తరలివస్తారు. మండలంలోని గ్రామాల నుండి ఉదయమే ఆసుపత్రికి వచ్చి డాక్టర్లు, సిబ్బంది కోసం వేచి చూస్తుంటారు. డాక్టర్లు వచ్చి పరీక్షలను నిర్వహించే సరికి మధ్యాహ్నం రెండు, మూడు గంటల వరకు ఉండి స్వగ్రామాలకు అర్ధాకలితోనే వెనుతిరిగి వెళ్ళుతున్నారు. సహజంగా మాములు మనుషులు ఒకపూట తిండి లేకపోతే అల్లాడిపోతుంటే నవజాతశిశువును మోస్తున్న గర్భిణిస్త్రీలకు ఆహారం లేక అర్ధాకలితో అలమటిస్తుంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా జలదుర్గం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కూడ వైద్యపరీక్షల కోసం వందలాది మంది గర్భిణి స్త్రీలు పల్లెల నుండి తరలివస్తారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణిస్త్రీలు తిండిలేక అర్ధాకలితోనే వేచి చూస్తూ పరీక్షల అనంతరం స్వప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. మహిళలను దేవతలుగా పూజించే సంస్కృతి ఉన్న దేశంలో ప్రభుత్వాసుపత్రికి వచ్చిన గర్భిణి స్త్రీలు అర్ధాకలితో బాధపడటం దారుణమని చెప్పవచ్చు. సామాజిక కార్యాక్రమాలకు, సేవలకు అండగా నిలుస్తున్న దాతలు స్పందించి ప్రభుత్వాసుపత్రులలో గర్భిణి స్త్రీలకు భోజనం ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. దాతలు స్పందించని పక్షంలో ప్రభుత్వమే పాఠశాలల్లో ఏర్పాటు చేసిన విధంగా ప్రభుత్వాసుపత్రులలో కూడ గర్భిణి స్త్రీలకు భోజనాలను అందించే ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరారు.

## జిఓనం.1 ని రద్దుచేయాల్సిందే

**- ఈనెల 20 నుంచి దశలవారిగా ఉద్యమాలు**

**నంద్యాల హాస్పటల్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఓనం.1ని రద్దుచేయాలి ్ందేనని, అందుకు క్షేత్రస్థాయి నుంచి దశలవారిగా ఉద్యమాలు చేపడతామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రం నంద్యాల నకిలీ విత్తనాలకు అడ్డాగా మారిందని ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి మూలకారణమని అరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక, ఇసుక, సిమెంటు, కంకర పెరిగిపోయి పేదవాడు చిన్నఇల్లు నిర్మించుకోవాలన్న అనేక ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపుమేరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టామన్నారు. ఈనెల 26న జిఓనం.1ని రద్దుచేయాలని జిల్లా రెవిన్యూ కేంద్రాల్లో నిరాహారదీక్షలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులను తక్షణమేపూర్తిచేయాలని, విభజన హామిలు అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సుంకయ్య, సుగుణమ్మ, ధనుంజయ్, నాగరాముడు, శివయ్య, ప్రభాకర్, రఘురామ్, హరినాథ్, భార్గవ్, లక్ష్మీదేవితోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి-సిపిఐ

**-నా కుమారుని మరణానికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలి...**

**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థి అల్తాఫ్‌హుస్సేన్ మరణానికి కారకులైన ఆ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెలలో వెల్దుర్తికి చెందిన మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థి అల్తాఫ్‌హుస్సేన్ క్రిష్ణగిరి హంద్రీనీవా కాలువలో ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఆ విద్యార్థి తల్లితండ్రులు సిపిఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులతో కలిసి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ జరుగుతున్న సమయంలో దాదాపు 16 మంది స్కూల్‌లోనే బ్యాగులు పెట్టి బయటకు రావడం స్కూల్ సమీపంలోని హంద్రీనీవా కాలువలో తమ కుమారుడు అల్తాఫ్ గల్లంతై రెండు రోజుల తర్వాత శవమై తేలడం వెనుక ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం చాలా ఉందని, ఇదే విషయంపై నాడు పత్తికొండ ఆర్డీఓ, క్రిష్ణగిరి తహశీల్దార్‌కు తాము స్టేట్‌మెంట్ ఇచ్చామని విద్యార్థి తండ్రి ఖాజాహుస్సేన్, పెద్దనాన్న ఇబ్రహీం తెలిపారు. ప్రిన్సిపాల్ ఆ సమయంలో విద్యార్థులను బయటకు పంపక పోయి ఉంటే తమ పిల్లవాడు బతికేవాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై సమగ్రమైన విచారణ చేపట్టి ప్రిన్సిపాల్‌తో పాటు కారకులైన వారిని సస్పెండ్ చేయాలని, విద్యార్థి తల్లితండ్రులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సిపిఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్లప్ప, చిలిపిక్రిష్ణ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు అడవిరాముడు, బ్రహ్మం, ఎల్లశేఖర్, ఎల్లశేషులు, యల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్షించే రక్షకభటులు .... వైసీపీ కీ వారధులు

**నందవరం, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని రక్షించే రక్షక భటులు ఈరోజు అధికార పార్టీకి వారదులుగా, అనునిత్యం వైసీపీ నాయకుల అగడాలకు అండగా ఉంటూ, వైసీపీ పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరంలో ఆయన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ నందవరం మండలానికి వైసీపీ ఎమ్మెల్యే వస్తున్నారని అధికార వైసీపీ పార్టీ నాయకుల బ్యానర్లు వుండవచ్చుని, టిడిపికి సంబంధించిన బ్యానర్లు ఉండకూడదని స్థానిక ఎస్ఐ అదేశాలు జారీచేయడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పార్టీ నాయకులు ప్రజలకు, కార్యకర్తలకు జనవరి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కూడ తెలపలేని పరిస్థితి మా గ్రామానికి ఇదేం ఖర్మ అన్నారు. అధికారంలో వున్న వైసీపీ పార్టీ వృద్యాప్య పింఛన్లకు షరతులు విధించింది. వేలాది పింఛన్లు తొలగించి కొత్త పింఛన్లు ఇస్తామని అమ్మకు అన్నం పెట్టలేని వారు పిన్నమ్మకు బంగారు గాజులు తొడిగే విధంగా వైసీపీ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని రక్షకభటులకు తగిన బుద్ది చెబుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సంక్షేమ హాస్టళ్ల బాట పట్టండి

**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి, యువజన ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎఐఎస్‌ఎఫ్ కర్నూలు జిల్లా సమితి అధ్వర్యంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న అధ్యక్షతన తలపెట్టిన నిరాహారదీక్షను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, పి రామకృష్ణారెడ్డిలు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే వసతి గృహాలకు సన్నబియ్యం పంపిణి చేస్తామని, వసతి గృహాల్లో ఉన్నటువంటి సమస్యలన్ని పరిష్కరిస్తామని, వసతి గృహ విద్యార్థులకు తోడుంటామని అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులను నట్టెట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు ద్వారా వసతి గృహాలకు సొంత భవనాలు కేటాయిచాని, వసతి గృహ విద్యార్థులకు సన్నబియ్యం పంపిణి చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డన్, కుక్, కమాటి, వాచ్‌మెన్ పోస్టులను భర్తీచేయాలని, మౌలిక సదుపాయాల కోసం ఖర్చుచేసిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి ఛలో విజయవాడ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. దీక్ష శిబిరంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్, అల్తాఫ్, థామస్, సహాయ కార్యదర్శులు షాబీర్‌బాషా, విజయేంద్ర, రంగస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఈ రమేష్, శ్రీరంగ, ఈశ్వర్, నజీర్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి, బన్ని, విజయ్ తదితరులు పాల్గొన్నారు. దీక్ష శిబిరానికి పలు విద్యార్థి, యువజన సంఘాల మద్దతు: రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎఐఎస్‌ఎఫ్ అధ్వర్యంలో తలపెట్టిన నిరాహార దీక్షకు ఎపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ(ఎంఎల్) నగర కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యఓ కార్యదర్శులు రఫీ, నాగరాజు, ఎఐవైఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి భీసన్న, ఎఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్, రామాంజనేయులు తదితర ఎపీ మహిళా సమాఖ్య నాయకులు రేణుక తదితరులు మద్దతు తెలిపారు.

## ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తి అయి నాలుగేళ్ళు



**వెలుగోడు జనవరి9, ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజ సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించిన ప్రజాసంకల్ప పాదయాత్ర నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకుల అధ్వర్యంలో సోమవారం వేడుకను నిర్వహించారు. ఈసందర్భంగా వైకాపా కార్యాలయం నుండి మదీనా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్‌లు మాట్లాడుతూ శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదేశాల అనుసారంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను తీసుకోవడానికి పాదయాత్ర నాలుగు సంవత్సరాల క్రితం నిర్వహించి ముఖ్యమంత్రి అయిన అనంతరం సమస్యలను పరిష్కారించడానికి నవరత్నాలు అనే పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. పాదయాత్ర ఇచ్చిన హామీలలో 98 శాతం పూర్తి చేసి ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్న ఘనత దేశంలో అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల, పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఇలియాస్ ఖాన్, ఎంపీటీసీలు నసురుద్దీన్, రాజేష్, జడ్పీ కో అప్షన్ సభ్యులు సులేమాన్, దేశం తిరుపంరెడ్డి, కసారపు రాంమోహన్‌రెడ్డి, షంషీర్ అలి, షాదిఖాన్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, రైతు సంఘం అధ్యక్షులు తెలుగు వెంకటరమణ, వలి, సుబ్బారెడ్డి, రమణ, అచ్చయ్య, అరీఫ్, సాదిక్, రామలింగారెడ్డి, భాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అధికమైన చలి - హడలిపోతున్న ప్రజలు



**కౌతాళం, జనవరి09, ప్రభాతవార్త ;** గత యేడాది కన్నా ఈ యేడాది చలి తీవ్రత అధికమయ్యింది. కాశ్మీర్ చలి తీవ్రత ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రజలను వణికిస్తోంది. చలి దెబ్బకు ప్రజలు బయటికి రాలేక ఇంట్లోనే వణికిపోతున్నారు. కౌతాళం మండలంలో చలి తీవ్రత అధికమయ్యింది. ఎటు చూసినా మంచుతో కప్పబడి ఉంది. చలి తీవ్రతకు ఇటు ప్రజలు, అటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్



**కర్నూలు క్రైమ్, జనవరి, 09, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణ పరిధిలోని రోడ్డు ప్రమాదాలను నివారిండానికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రివింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘినల పై సోమవారం స్పెషల్ డ్రివ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రివ్ భాగంగా కర్నూలు నగరంలోని ఓల్డ్ ఈద్గా సెంటర్లో మోటారు వాహనాల పై ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 24 మంది మైనర్ల పై ట్రాఫిక్ నింబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.36840 జరిమానా విధించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ సేషన్ దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదముల వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ వివరించారు. ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించడం జరిగింది. అంతే కాకుండా మైనర్లచే ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించమని ప్రతిజ్ఞ చేయించినట్లు ట్రాఫిక్ డిఎస్పీ తెలిపారు.

## పులకుర్తిలో గుంతలమయంగా సిసి రోడ్లు



**కోడుమూరు, జనవరి 9, రూరల్, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం పులకుర్తి గ్రామంలోని ప్రధాన కూడలిలో రహదారులు గుంతలమయంగా మారాయి. ఎక్కడా కూడా రహదారులు సరిగా లేక పోవడం ఈ మార్గాన వెళ్లే ప్రజలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అంతే గాక రోడ్లపై గుంతలు ఏర్పడడంతో ఇక క్కడ తరుచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఇక్కడ వేసిన రహదారులు మూడేళ్లు తిరగక ముందే రోడ్లు గుంతలు ఏర్పడడం శోచనీయం. రోడ్లలో నాణ్యత లోపించడం వల్లే సిసి రోడ్లు గ్రామంలో పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గుంతలమయంగా మారిన రోడ్ల గురించి అనేక సార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన వీటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అంతే గాక ఈ విషయంపై కోడుమూరు శాసన సభ్యుడు డాక్టర్ సుధాకర్ దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదని, అందుకే తామంతా ప్రతి రోజు గుంతలుగా మారిన రోడ్ల మార్గాలపై జీవనం సాగిస్తున్నారని గ్రామ ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పులకుర్తిలో అధ్వాన్నంగా మారిన రోడ్లను సందర్శించి ఆ తరువాతనైన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జక్కు రమాదేవి భౌతికకాయానికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి, బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేటకు చెందిన జక్కు చిన్న సురేష్ భార్య జక్కు రమాదేవి(30)సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి మరియు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు రమాదేవి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నందమూరి అభిమానులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పిలుపు

**- స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదానం శిబిరం**



**బనగానపల్లెరూరల్, జనవరి9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 18వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్యదైవం, గొప్ప నటుడు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీ.శే.డాక్టర్ ఎన్.టి.రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఈనెల 18వ తేది ఉదయం 9గంటలకు స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానానికి మించిన దానం మరొకటిలేదని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం చేయదలచినవారు 18వ తేది ఉదయం 9గంటలకు జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ వద్దకు చేరుకోవాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో నియోజకవర్గ ప్రజలు, నందమూర్తి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు, బీసీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సమాచారం కొరకు 9142242222 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## జగన్ పాదయాత్ర 'ఓ చరిత్ర'

పాదయాత్రచేసి 4ఏళ్ళు
పూర్తయిన సందర్భంగా సంబరాలు
ప్రజల గుండెల్లో శాశ్విత
దేవుడిగా 'జగన్' నిల్చిపోతారు



మాట్లాడుతున్న డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

**డోన్, జనవరి 9, ప్రభాతవార్త :** వైఎస్ జగన్ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలపై చేపట్టిన పాదయాత్ర రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక చరిత్రగా నిల్చిపోతుందని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచం ద్రుడు తదితర వైకాపా ముఖ్యనేతలు అభిప్రాయపడ్డారు. జగన్ చారిత్రాత్మకమైన పాదయాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా డోన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైకాపా ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ రాజేష్ అద్యక్షతన, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వైఎస్ విగ్రహానికి నిలువెత్తు గజమాలను వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ జగన్ ప్రజల కష్టాలను తెలుసుకుని వాటిని పరిష్కరించే ఉద్దేశ్యంతోనే నవరత్నాలను తీసుకవచ్చి తద్వారా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. జనం గుండెల్లో జగన్ శశ్విత౦గా నిల్చిపోయే దేవుడయ్యాడన్నారు. మంత్రి బుగ్గన చేపడుతున్న అభివృద్ది కార్యక్రమాలు డోన్‌లో ఎవ్వరూ ఊహించివుండరన్నారు. ఇంత పెద్దఎత్తున అభివృద్ది జరుగుతుందని కలలోకూడా ప్రజలు అనుకోలేదని ఇది తరతరాల డోన్ చరిత్రలో నిల్చిపోతుందన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్‌హుస్సేన్, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, మార్కెట్‌యార్డు ప్యానెల్ వైస్ ఛైర్మన్ ఓబులాపురం మదన్, వైకాపా సీనియర్ నాయకులు ఆర్‌యి రాజవర్దన్, టిఇ దినేష్‌గౌడ్, ఆర్‌యి రాజవర్దన్, కురుకుంద హరిప్రకాష్, మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, దారా హరినాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, టిఇ దినేష్‌గౌడ్, కుమ్మరి రాజు, జనార్దన్, సాదిక్‌అహ్మద్, వైఎస్ఆర్ రఫి, వైకాపా నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, వెంకటనాయెనిపల్లి రాజు, దొరపల్లి చిరంజీవి, ఉంగరానిగుండ్ల చిన్నమద్ది, కొండపేట డీలర్ క్రిష్ణ, దస్తగిరి, ఇందిరానగర్ రంగస్వామి, సోమా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్లు తెరిచి దర్శనమిచ్చిన వెంకాయ్‌పల్లె ఎల్లమ్మ



**కర్నూలు రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** కర్నూలు మండలం వెంకాయ్‌పల్లిలో గ్రామం సమీపంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారు కళ్ల తెరిచి దర శ్నమిచ్చారు. సోమవారం తెల్లవారు జామున ఆలయ పూజారి ,ఎల్ల రాజు బాలు అమ్మవారిని పూజిస్తుండగా అమ్మవారు కళ్ల తెరిచి దర్శనమిచ్చారని ఆలయ చైర్మన్ ద్వారా వివరించారు.

## గ్రామాల్లో తాగునీటికి పెద్దపీఠ

**నీరు పుష్కలంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం..**
**ఢిల్లీ మీటింగ్ వివరాలు వెల్లడించిన జడ్పీ చైర్మన్ వై.పాపిరెడ్డి**



**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 9, ప్రభాతవార్త :**గ్రామాల్లో తాగు, సాగునీటికి పెద్దపీఠ వేయాలని ఆ దిశగా చర్యలు తీసుకోవడం వల్ల అభివృద్ధి త్వరగా జరుగుతుందని, ఆ దిశగా అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తామని జిల్లా పరిషత్ చైర్మన్ వై.పాపిరెడ్డి తెలిపారు. ఈ నెల 5,6న ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయిలో పంచాయతీరాజ్ అభివృద్ధి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చలు జరిగినట్లు వివరించారు. సోమవారం జడ్పీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఢిల్లీలో 6 అంశాలపై ప్రధానంగా జర్చించారన్నారు. మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక, జిల్లా పరిషత్ అభివృద్ధి ప్రణాళిక, గ్రీన్ అండ్ క్లీన్ విలేజ్, హెల్త్ విలేజ్, పేదరిక నిర్మూలన, చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్, నీటి అభివృద్ధి ప్రణాళిక – అనే అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ఇందులో గ్రామాల్లో తాగునీరు, సాగునీరు అభివృద్ధిపై ముఖ్యంగా చర్యలు జరగాలని, ఈ అంశంలో కర్నూలు జిల్లా అభివృద్ధి జరగడమే లక్ష్యంగా ముందుకు వెళ్లేలా అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి నిర్ణయాలు అమలు చేస్తామన్నారు. అంతేకాక కర్నూలు జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించినట్లు తెలిపారు. త్వరలో నీటిపై అభివృద్ధి సాధించే ప్రణాళిక చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో చైర్మన్ సి.సి. అశ్విని కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాద్యత

**గోనెగండ్ల జనవరి 9 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత అందరి బాధ్యత అని గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి అన్నారు.సోమవారం గాజులదిన్నె క్రాష్ రోడ్డు దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు లైసెన్స్ తప్పని సరిగా పొంది ఉండాలన్నారు. వాహనాలలో పరిమితికి మించి ఎక్కువ ప్రయాణికులను తీసుకువెళ్లారాదని కోరారు.ఆటోలలో టేప్ రికార్డులను తొలిగించుకోవాలని అందులో పెట్టుకునే సంగీతం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కావున రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.ఈకార్యక్రమంలో పోలస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణి : ఎమ్మెల్యే ఎర్రకోట

**నందవరం, జనవరి 9, ప్రభాతవార్త:** ఇచ్చిన మాట ప్రకారం వైయస్ఆర్ పింఛన్ కానుక ఈఏడాది ఆరంభంలోనే పంపిణి చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అన్నారు. స్థానిక మండల సచివాలయ కార్యాలయంలో లబ్దిదారులు పింఛన్లు పంపిణి చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రారంభం రోజు రూ.2750లు పింఛన్ లబి ్దదారులు అందుకుంటున్నారని గతంలో చంద్రబాబు హయాంలో రూ.1000ల పింఛన్‌ను వైయస్ఆర్ జగన్ సిఎం బాధ్యతలు చేపట్టగానే రూ.2750లు అయిందన్నారు. క్రమంగా 2022 జనవరిలో రూ.2500లు, ఈసంవత్సరం రూ. 2750లకు పెంచుకుంటూ వచ్చారని సామాజిక బాధ్యతలో భాగంగా పెంచిన పంపిణి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పింఛన్ కారణంగా ఎందరో అభాగ్యులకు ఆర్థిక భరోసా దక్కుతుందన్నారు. అర్హులు ఏవరైనా సరే వారికి బాధ్యతగా పింఛన్ అందించే ఒదుకు వాలంటరీ వ్యవస్థ ఉందని వీరికి అనుబంధంగా సచివాలయ కార్యదర్శులు గృహ సారధులుగా పనిచేసి దిగ్విజయవంతంగా పనిచేస్తారని తెలిపారు. మంలంలో నూతనంగా మంజూరైన 239 సామాజిక పింఛన్లను పంపిణి చేశారు. అవ్వా తాతలకు, అక్కా చెల్లెమ్మలకు వృద్దాప్య, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా చేకూర్చాలన్న అలోచనకు మన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు పేర్కొన్నారు. విద్య, వైద్యంలో అనూహ్యంగా అనేక మార్పులు తీసుకువచ్చి దేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత మన ముఖ్యమంత్రిది అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి,ప్రకాష్‌రెడ్డి, యల్లాగౌడ్, రమేష్‌గౌడ్, దత్తప్పగౌడ్, వీరుపాక్షిరెడ్డి, ఎంపిడిఓ కృష్ణమూర్తి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణి చేస్తున్న దృశ్యం

## అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**



**మద్దికెర,జనవరి 9,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సచివాలయ అధికారులు,సిబ్బంది,వాలంటరీలకు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మద్దికెరలోని ఎస్‌సి కాలనీ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీదేవి కాలనీలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ ఫలాలు అందకపోతే తక్షణమే వారు లబ్ధిపొందేలా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాల్లో భాగంగా అర్హులైన ప్రతిఒక్కరికి పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన,వసతి దీవెన,రైతులకు అమ్మఒడి,ఆర్‌బికె కేంద్రాల ద్వారా విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ పనిముట్లు,మహిళలకు వైఎస్సార్ చేయూత, ఇంటి స్థలాలు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మదిలో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. అలాగే ఫించన్లు రూ.2500ల నుండి రూ.2750కు పెంచి అవ్వ,తాతల కళ్లలో ఆనందం నింపాడన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. మండలంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు గ్రామస్తులు,కాలనీవాసులు ఎమ్మెల్యే శ్రీదేవికి పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,సర్పంచ్ సుహాసిని,మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప,మాజీ ఎంపిటిసి డిఎస్ శ్రీనివాసులు,ఎంపిటిసి గద్దల అంజి,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డుమెంబర్లు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుంది

**- రూ.7.20 కోట్లు పాడిరైతులకు బోనస్ చెక్కు**
**-రూ.27 కోట్లు విజయాడైరీకి లాభాలు**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజయాడైరీ బోనస్ చెక్కును ఇస్తున్న మిల్క్‌డైరీ చైర్మన్

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే కాన్సెప్ట్‌తో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందులో భాగంగా కర్నూలు మిల్క్ యూనియన్ (విజయాడైరీ)పాడి రైతులకు రూ.7.20 కోట్లు చెక్కును ముఖ్యమంత్రికి మిల్క్‌యూనియన్ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం అందేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం ద్వారా రెండు సంవత్సరాల్లో తమ సహకార సమితి రూ.27 కోట్లు లాభాలు గడించిందని రానున్న రోజుల్లో డైరీని మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రికి చైర్మన్ ఎండిలు, డైరెక్టర్లు వివరించారు. పంటలతో పాటు పాడి కూడ రైతుకు చేయూత నిస్తుందని రైతు సంతోషంతో ఉండడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని రైతుల అభివృద్ధి కోసం ఎంతవరకైనా సంక్షేమాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ విఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మిల్క్‌డైరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహనరెడ్డి, ఎండి పరమేశ్వర్‌రెడ్డి, డిప్యూటి డైరెక్టరు రాజేష్, సొసైటి డైరెక్టర్లు జి విజయసింహారెడ్డి, యు రమణ, మహిళా పాడి రైతు ఎన్ సరళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి



**శ్రీశైలం(ప్రాజెక్టు,జనవరి0 9,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎస్.రంగస్వామి శ్రీశైలక్షేత్రానికి విచ్చేసి శ్రీస్వామిఅమ్మవార్లను సేవించుకున్నారు. వీరు ముందుగా శ్రీశైలంలోని భ్రమరాంబా అతిదిగృహం వద్దకు చేరుకున్న ఆయనకు నంధ్యాల జిల్లా ఎ.ఎస్.పి ఆర్.రమణ,ఆత్మకూరు ఇన్‌చార్జ్ డిఎస్‌పి సి.మహేశ్వరరెడ్డి,మండల డిప్యూటి తహశీల్దార్ కిశోర్ కుమార్,దేవస్థానం వసతి విభాగ సహయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి.మోహన్ తదితరులు స్వాగతం పలికారు.వీరి వెంట ఆ రాష్ట్ర శాసన సభ్యులు ఎ.కె.డి.ఆర్ముగం,కె.ఎస్.పి రమేష్,శ్రీ దక్షిణామూర్తి,శ్రీ లక్ష్మికాంత్ లు ఉన్నారు.కాగా ప్రముఖులను ఆలయ ఆదికారులు వీరిని ఆలయం రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చారు. కాగా ముఖ్యమంత్రి మరియు శాసన సభ్యులకు రాజగోపురం వద్ద అర్చకస్వాములు,వేదపండితులు,దేవస్థాన పర్యవేక్షకులు మదుసుదన్‌రెడ్డి తదితరులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.అనంతరం వీరు ఆలయంలో ముందుగా రత్నగర్భగణపతిస్వామివారిని దర్శించుకున్నారు.తదుపరి ముఖ్యమంత్రి రంగస్వామి శ్రీస్వామిఅమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రలను,ఫలపుష్పాలను సమర్పించారు.తరువాత శ్రీ మల్లికార్జునస్వామివారికి అభిషేకాన్ని జరిపించుకోని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆ తరువాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వాచన మండపంలో ముఖ్యమంత్రి మరియు శాసన సభ్యులకు వేదాశీర్వచనముతో శేషవస్త్రాలు,ప్రసాదాలు,శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి,నాయకులు

**మద్దికెర,జనవరి 9,ప్రభాతవార్త :** వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023నూతన క్యాలెండర్లను పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దికెర మండల వార్త రిపోర్టర్ చంద్రశేఖర్ ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నిజాలను నిక్కచ్చిగా ఉన్నది ఉన్నట్లుగా రాసేది వార్త దినపత్రిక అన్నారు. ఎక్కడ ఏమి జరిగినా పత్రిక ద్వారా తెలియపరుస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి మద్య వారధిలా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,సర్పంచ్ బండారు సుహాసిని,మాజీ ఎంపిటిసి డిఎస్,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,ఎంపిటిసి గద్దల అంజి,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లికార్జున,మాజీ సర్పంచ్ శాంతన్న,మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప,వార్డు మెంబర్లు గద్దల ఆంజనేయులు,కవిరెడ్డి,కృష్ణ,అగ్రహారం సర్పంచ్ బురుజుల విజేయుడు,వైస్ ఎంపిపి మహేష్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రను తిరగరాసిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిరామారావు



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు న్యూసిటి, జనవరి 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారిగా ప్రజాక్షేత్రంలో 1983 జనవరి 5వ తేదిన జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి గిన్నిస్ పుస్తకంలో స్థానం సంపాదించిందని 35 సంవత్సరాల పాటు నిరాటంకంగా రా ష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీని గద్దెదింపి 1983లో జనవరి 9వ తేదిన ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటి కాం గ్రేసేతర ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరిచుకుంటూ సోమవారం టిడిపి పార్టీ మరిచిపోలేని దినమని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలు మరిచి దృష్టశక్తిగా మారిన జగన్ ప్రజాకంతక పాలనను కొనసాగిస్తు ఒక నియంతలా రాష్ట్రాన్ని తన సొంత జాగీరులా ఇష్టానుసారం చేశారని సోమిశెట్టి దుయ్యబట్టారు. కోడుమూరు టిడిపి పార్టీ ఇన్‌చార్జీతోకలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లాల పర్యటన కొనసాగిస్తున్నారని వారియొక్క కార్య క్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తు వారి పర్యటనలు కనివిని ఎరుగని రితిలో విజయవంతం చేస్తుంటే జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబును కట్టడి చేయాలన్న ఉద్దేశ్యంతో బ్రిటీష్‌కాలం నాటి చట్టాలను అమలుచేయడానికి పూనుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశం చేసి ఒక నియంతలా వ్యవహరిస్తున్న జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ఓటి తప్పదని హెచ్చరించారు. కోడుమూరు ఇన్‌చార్జీ అకెపోగు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ హిట్లర్, ముస్సోలిని, కిమ్ వంటి నియంతలను తలపిస్తు విదేశీ చట్టాలను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో కిమ్‌రెడ్డిగా మారారని విమర్శించారు. కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, పి రవికుమార్, గోపినాథ్, ఎస్ అబ్బాస్, హనుమంతరావుచౌదరి, డి జేమ్స్, పిరాజు, చిన్నమారెన్న,మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యం..!

**- టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**



మీనాక్షినాయుడును శాలువా,పూలమాలతో సన్మానించిన నాయకులు

**ఆదోని రూరల్,జనవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ కె మీనాక్షినాయుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంతెకూడ్లూరు,మదిరె గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ యూనిట్ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలలో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. అక్కడున్న ప్రజలు వారి వీధి సమస్యలు వివరించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అరాచక పాలన గురించి,పెంచిన నిత్యావసర సరుకుల ధరల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలను మోసం చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో కనీసం రోడ్ల గుంతలకి తట్టెడు మట్టి కూడా వెయ్యలేదన్నారు. రాష్ట్ర ప్రజలు 2024ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల నాయకులు మీనాక్షినాయుడును శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి,వీరేష్,లోకనాథ్‌రెడ్డి,పీరా, గోవిందప్ప,ఎల్లప్ప,సోమన్న,సాబ్,రవి ప్రకాష్, మల్లికార్జున,రంగస్వామి నాయుడు,రంగన్న,మారుతి నాయుడు,బుద్దారెడ్డి,రామకృష్ణ,బసవరాజు, మాధవ్,లక్ష్మన్న,సత్తన్న,అన్వర్ భాష,మాభాషాలు పాల్గొనా న్నరు.

## వార్తా పత్రిక స్థానం ఎప్పటికీ ప్రత్యేకమే ; ఆర్టీఓ, వన్‌టౌన్ సీఐ

**ఆదోనిటౌన్, జనవరి09, ప్రభాతవార్త ;** దినపత్రికల్లోకెల్లా జాతీయ పత్రిక అయిన వార్తా దినపత్రికకు ప్రత్యేకమైన స్థానం ఉందని ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా, ఆదోని టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, ఆర్‌టీవో శివారెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వారు స్థానిక వారివారి కార్యాలయాల్లో వార్తా దినపత్రికకు సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో వార్తా పత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయన్నారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే రాజకీయ, మత, సాంఘిక, సాంస్కృతిక, కళా వైజ్ఞానిక, వాణిజ్య, క్రీడా, వ్యవసాయ రంగాల్లో జరిగేటువంటి కథనాలు అద్భుతంగా ఉంటాయన్నారు.



ఆర్‌టీవో, వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా
చేతులమీదుగా క్యాలెండర్ విడుదల చేస్తున్న దృశ్యం

మంచి విషయం ఉన్న కథనాలు ప్రచురితమవడంతో పాఠకులకు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. అలాగే ప్రజాదరణ కూడా పత్రికకు పెరుగుతుందని చెప్పారు.

## ప్రజల పక్షాన వార్తపత్రిక నిలిచింది



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

**ప్యాపిలి జనవరి9(ప్రభాతవార్త ):** పత్రికా రంగంలో సంచలనాలకు మారుపేరుగా నిలిచిన వార్త దినపత్రిక ప్రజల పక్షాన నిలిచిందని ఎమ్పీడివో ఫజిల్ రహిమాన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో వార్తదినపత్రిక క్యాలెండర్‌ను సోమవారం అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా నిలిచి పత్రికలు పని చేయాలని, వార్త పత్రిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని రావడంతో పాటు పరిష్కరించడంలో భాగస్వామిగా మారుతున్నదని స్పష్టం చేశారు. సమాజంలోని రుగ్మతల నివారణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వార్తపత్రిక వివరించడంలో అగ్రభాగాన ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడ వార్త దినపత్రిక సమాజాభివృద్ధికి తమ వంతు సహయ సహకారాలను అందించి పత్రిక రంగంలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏవో షేక్షావలి, డిటి మారుతి, ఈవోఆర్డీ బాలక్రిష్ణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వార్త పత్రిక విలేఖరి రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం ; ఎమ్మెల్యే తోగరు ఆర్థర్



ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే తోగురు ఆర్థర్

**మిడుతూరు, జనవరి09, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాడని నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ అన్నారు. మండలంలోని రోళ్లపాడు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం మాట ఇచ్చిన ప్రకారం పెన్షన్ల నగదును పెంచడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజల కోసం పార్టీలకు అతీతంగా పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఈ రామకృష్ణారెడ్డి కార్యక్రమంలో సర్పంచ్ స్వామిరెడ్డి, వైసీపీ నాయకులు సిద్దారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఇనాయతుల్ల, సీతారాముడు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'అహం వదిలేస్తే అంతా ఆహ్లాదమే ..డిఎస్పీ'

**- కొలిమిగుండ్ల మండలంలో విస్తృత పర్యటన**



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ సుధాకరరెడ్డి

**కొలిమిగుండ్ల, జనవరి 9, ప్రభాతవార్త :** మనిషి తన అహం వదిలేస్తే జీవితం ఎంతో ఆహ్లాదంగా వుంటుందని ఆళ్లగడ్డ డిఎస్పీ సుధాకరరెడ్డి పెర్కొన్నారు. సోమవారం ఆళ్లగడ్డ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా కొలిమిగుండ్ల మండలానికి వచ్చిన సుధాకరరెడ్డి మండలంలో విస్తృత పర్యటన చేశారు. ఓవైపు మండలంలోని వివిధ గ్రామాల్లో రౌడీషీటర్లకు తనదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహించిన డిఎస్పీ, మరోవైపు వివిధ గ్రామాల సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మరోవైపు మండలంలోని బెలుం గ్రామంలో పర్యటించి, వాహన చోదకులు, ప్రజలకు కౌన్సిలింగ్ చేశారు. అనంతరం సోమవారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. కేవలం మనిషి అహం వలనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, దాన్ని వదిలేస్తే అంతా ప్రశాంతమేనని అన్నారు. అనవసరంగా గొడవలకు వెళ్లకుండా, ప్రశాంత వాతావరణంలో జీవించాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలను ప్రోత్సహించరాదని, నిభంధనలు అతిక్రమిస్తే ఎవ్వరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాజకీయాలను ఎన్నికలకే పరిమితం చేసి, గ్రామ అభివృద్ధికి పాటుపడి మంచి పేరు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి, సాయినాథ మినరల్స్ అధినేత పేరం బయ్యపురెడ్డి, నందకిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వలస బాట పట్టిన పల్లెలు..



**కౌతాళం, జనవరి09, ప్రభాతవార్త ;** మండలంలోని అగలసదిన్నె, దమ్మలదిన్నె గ్రామాల్లో దాదాపు వంద కుటుంబాలు సోమవారం పట్టణాలకు వలస వెళ్లారు. చేసేందుకు స్థానికంగా పనులు లేకపోవడం, అధిక వర్షాల వల్ల పంటలు తుడుచుపెట్టుకుపోవడంతో వ్యవసాయ పనులు కూడా లేవని వారు వాపోయారు. బతికేందుకు బెంగళూరు, గుంటూరు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్తున్నట్లు చెప్పారు. వలసలతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు వలసల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. కనీసం ఉపాధి పనులు చేపట్టి కూలీలకు గిట్టుబాటు వేతనం అందిస్తే స్థానికంగా పనులు చేసేందుకు చాలామంది కూలీలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వలసల నివారణకు చర్యలు తీసుకుని, ఉపాధి పనులు కల్పించాలని వామపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు.